ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శుక్రవారం 19 ఏప్రిల్ ,2024,పేజీలు 06


# లోక్‌సభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా ఎన్నికలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన గెజిట్ ప్రకారం రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు జరుగనున్న ఎన్నికలలో భాగంగా 001-ఆదిలాబాద్ (ఎస్.టి.) పార్లమెంట్ నియోజవర్గ పరిధిలోని జిల్లాలో 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ (ఎస్.టి.)శాసనసభ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 25వ తేదీ వరకు (ప్రభుత్వ సెలవు రోజులు మినహాయించి) ప్రతి రోజు ఉదయం 11 గం?ల నుండి మధ్యాహ్నం 3 గం.లకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం - ఆదిలాబాద్ లోని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్- ఆదిలాబాద్ / సహాయ రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి- ఆదిలాబాద్ లకు రాజకీయ పార్టీలు / అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించవచ్చని, నామినేషన్ ఫారాలను నిర్దేశిత పని వేళల యందు పొందవచ్చని తెలిపారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 11 గం.ల నుండి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్- ఆదిలాబాద్ నందు నామినేషన్ల పరిశీలన జరుగుతుందని, అభ్యర్థిత్వము ఉపసంహరించుకొను నోటీసును అభ్యర్థి స్వయంగా కాని, ప్రతిపాదకులచే కాని, ఎన్నికల ఏజెంట్ కాని అభ్యర్థి చేత వ్రాత పూర్వకముగా ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం 3 గం.లలోగా అందజేయవచ్చని తెలిపారు. తుది జాబితా అనంతరం మే 13వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మే 13వ తేదీ ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 4 గం.లకు నిర్వహించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి సౌకర్యాలు కల్పించడం జరిగిందని, పోలింగ్ రోజున ప్రభుత్వంచే జారీ చేయబడిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఉపయోగించుకొని ఓటు వేయవచ్చని తెలిపారు .

# లోకసభ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

**- జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్**

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్18, సూర్య మేజర్ న్యూస్ :**



లోకసభ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రారంభించడం జరిగిందని జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన గెజిట్ ప్రకారం రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు జరుగనున్న ఎన్నికలలో భాగంగా 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజవర్గ పరిధిలోని జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.),003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల శాసనసభ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 25వ తేదీ వరకు (ప్రభుత్వ సెలవు రోజులు మినహాయించి) ప్రతి రోజు ఉదయం 11 గం౹౹ల నుండి మధ్యాహ్నం 3 గం.లకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం-పెద్దపల్లి లోని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్-పెద్దపల్లి / సహాయ రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి-పెద్దపల్లి లకు రాజకీయ పార్టీలు / అభ్యర్థులు తమ నామినేషన్లను సమర్పించవచ్చని, నామినేషన్ ఫారాలను నిర్దేశిత పని వేళల యందు పొందవచ్చని తెలిపారు. ఈ నెల 26వ తేదీన ఉదయం 11 గం.ల నుండి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్-పెద్దపల్లి నందు నామినేషన్ల పరిశీలన జరుగుతుందని, అభ్యర్థిత్వము ఉపసంహరించుకొను నోటీసును అభ్యర్థి స్వయంగా కాని, ప్రతిపాదకులచే కాని, ఎన్నికల ఏజెంట్ కాని అభ్యర్థి చేత వ్రాత పూర్వకముగా ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం 3 గం.లలోగా అందజేయవచ్చని తెలిపారు. తుది జాబితా అనంతరం మే 13వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, లోక్సభ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మే 13వ తేదీ ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 4 గం.లకు నిర్వహించడం జరుగుతుందని, ఇందు కొరకు జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.)లో 227, 003-బెల్లంపల్లి (ఎస్.సి.)లో 227, 004-మంచిర్యాలలో 287 మొత్తంగా 741 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి సౌకర్యాలు కల్పించడం జరిగిందని,దివ్యాంగులు, వయోవృద్ధులు, గర్భిణుల కొరకు ర్యాంపు,వీల్చైర్స్ సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. పోలింగ్ రోజున ప్రభుత్వంచే జారీ చేయబడిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఉపయోగించుకొని ఓటు వేయవచ్చని తెలిపారు.

# ఎన్నికల ఖర్చుల పరిశీలకులను కలిసిన

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**మంచిర్యాల,ఏప్రిల్18, సూర్య మేజర్ న్యూస్ :**



లోకసభ ఎన్నికల నేపథ్యంలో 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గానికి ఎన్నికల ఖర్చుల పరిశీలకులుగా నియమించబడిన సమీర్ నైరంతర్య ఐ.డి.ఎ.ఎస్. గురువారం పెద్దపల్లి జిల్లా రామగుండంలోని ఎస్.టి.పి.సి.లో గల జ్యోతి అతిథి గృహానికి వచ్చినందున జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేసి స్వాగతం పలికారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో భాగంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచారంలో భాగంగా చేయనున్న ఖర్చుల వివరాలను పర్యవేక్షిస్తారని తెలిపారు.



# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**




# కేంద్రం సహకారంతోనే ఉపాధి పనులు

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలంలోని కౌట్ల కె గ్రామంలో ఉపాధి కూలీలకు గురువారం బిజెపి నాయకులు రావుల రాంనాథ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవసారి



ప్రధానిగా మోడీని చూడాలి అంటే అదిలాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఏమీ చేయలేవని తెలిపారు.కేంద్ర నిధులతోనే ఉపాధి పనులు నడుస్తున్నాయని తెలిపారు.

## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కాంగ్రెస్ నాయకుల పై చర్యలు తీసుకోవాలి

### ...మంత్రి సీతక్క కు బహిరంగ లేఖ

### ...సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు

**కాగజ్ నగర్, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**

సిర్పూర్ తాలుకాలోని అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన



నాయకులు మంత్రి సీతక్క పేరిట అక్రమ వసూళ్ల పర్వాన్ని కొనసాగిస్తున్నారని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆరోపించారు. గురువారం స్థానిక సర్ సిల్క్ కాలనీలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక భాజపా నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ స్టేట్ వ్యాపారస్తుల వద్ద మంత్రి పేరు చెప్పి లక్షల రూపాయల డబ్బులను వసూల్ చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో రైస్ మిల్లర్లను అడ్డు పెట్టు కొని అడ్డగోలుగా సంపాదించిన మాజీ ఎమ్మెల్యే, అధికార కాంగ్రెస్ పార్టీలో చేరి, పార్టీ నియోజకవర్గ ఇంఛార్జితో కలిసి మంత్రి సీతక్క పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. పట్టణానికి చెందిన ఓ మహిళ వైద్యురాలిని ఎలక్షన్ ఫండ్ కోసం బెదిరింపులకు పాల్పడంతో బాధిత మహిళా డాక్టర్ ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. తాలుకాకు సంబంధించిన వివిధ అంశాలలో మంత్రి సీతక్క పేరును వాడుకుంటూ అక్రమ వసూళ్లకు తెర లేపిన మాజీ ఎమ్మెల్యే. పార్టీ తాలుకా ఇంఛార్జిల పై సమగ్ర విచారణకు ఆదేశించి,వారి పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే హరీష్ బాబు డిమాండ్ చేశారు.ఈ మేరకు రాష్ట్ర మంత్రి సీతక్కకు తాను బహిరంగ లేఖ రాసి పంపిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఈర్ల విశ్వేశ్వర్ రావు. సిందం శ్రీనివాస్, కొప్పుల శంకర్, గొలెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మురికి కాలువ నిర్మించండి సారు

**వాంకిడి, ఏప్రిల్ 18,సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలోని బండె వాడలో మురికి నీరు వెళ్ళే కాలువకు అడ్డంగా వేసి ఉన్న ఇసుక బస్తాలతో మురికి నీరు ఆగి కంపు వాసనతో కాలనీలోని ప్రజలు ముక్కు నోరు మూసుకొని ఉంటున్నారు.మురికి నీరు వెళ్ళేందుకు కాలువ లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రామగిరి కుసుమాకర్ ఇంటి వరకు మురికి కాలువ నిర్మించిన పంచాయతి అధికారులు ఆ తర్వాత నిర్మించకుండానే వదిలేశారు. దీంతో ప్రతీ రోజు ఉదయం, నీటి వాడకం అధికంగా ఉన్న సమయాల్లో మురుగు నీరు వెళ్ళేందుకు దారి లేక కాలువ నిండి పోతుందని తెలుపుతున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి చెప్పే అధికారులకు నిలువ ఉన్న నీరు కనిపించడంలేదనని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.పంచాయతి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని, ఇప్పటికైన స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## మంచిర్యాల ఆర్డీవో కార్యాలయం ఎలక్షన్ నోటిఫికేషన్ ప్రదర్శన

**మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**

దేశ వ్యాప్తంగా నాలుగో విడత లోక్ సభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.ఎన్నికలు జరగనున్న పెద్దపల్లి పార్లమెంట్ లో గురువారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది.ఈ మేరకు నోటిఫికేషన్ కు



సంబంధించిన ఫామ్ 1 నోటీసును మంచిర్యాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాములు,ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారుతున్నాయి - ఎమ్మెల్యే పాయల శంకర్

### - బిజెపి కండువా కప్పుకున్న మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ నాయకుడు శైలెందర్ వాగ్మరే.

**గుడిహత్నూర్,ఏప్రిల్, 28 మేజర్ సూర్య న్యూస్,**

తెలంగాణలో రాజకీయ పరిస్థితులు మారుతున్నాయని ఆదిలాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి గోడం నగేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే, పార్లమెంట్ ఇంచార్జ్ పాయల శంకర్ ప్రజలను కోరారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన చేరికల కార్యక్రమంలో ఆయన పాల్గొన్ని బిఆర్ఎస్ పార్టీ కి మరియు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన దాదాపు 200 మంది యువకులతో పాటు అదిలాబాద్ మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ నాయకుడు శైలెందర్ వాగ్మరే, శంభు గూడ మాజీ సర్పంచ్, బిఆర్ ఎస్ నాయకుడు కుమ్ర శంభును బిజెపిలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పాయల శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకి రాజకీయ పరిస్థితులు మారుతున్నాయని అన్నారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మునిగిన పడవ అయితే కాంగ్రెస్ పార్టీ మునగా బోయే పడవ అని అన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని అందుకు బిజెపిలో రోజు రోజుకి పెరుగుతున్న చేరికలే నిదర్శనం అని అన్నారు.మరోసారి తీసరి బార్ మోడీ సర్కార్ పక్క ఏర్పడుతుందన్నారు.

### ఆదరించండి అభివృద్ధి చేస్తా:నగేష్

పార్లమెంట్ ఎన్నికలలో తనను ప్రజలు ఆదరించి భారీ మెజార్టీతో ఆదిలాబాద్ ఎంపీగా గెలిపిస్తే ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆదిలాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గోడం నగేష్ అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో తాను మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీగా ఉన్నప్పుడు అభివృద్ధి పనులు జరిగాయని మరోమారు ఎంపిగా గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నిధులతో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు, జడ్పిటిసి పతంగే బ్రహ్మానంద్, పార్లమెంట్ కో కన్వీనర్ మయూర్ చంద్ర, బీజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్ పాటిల్,బిజెపి మండల అధ్యక్షుడు శివ, నాయకులు కేంద్రే లక్ష్మణ్, నాగర్గోజే భరత్,రఘుపతి ,జునుగూరుమహేష్, లక్ష్మీకాంత్ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఐ ఎన్ టి యు సి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**శ్రీరాంపూర్, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**

ఐ ఎన్ టి యు సి చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం ఎస్ ఆర్ పి 3 మైన్ లో ఐ ఎన్ టి యు సి శ్రీరాంపూర్ బ్రాంచ్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీరాంపూర్ డివిజన్‌లో అన్ని గనులలో కార్మికులు ఐ ఎన్ టి యు సి సభ్యత్వం తీసుకొని ఐ ఎన్ టి యు సి లో చేరడం చాలా సంతోషకరమైన విషయం అని, కార్మిక వర్గానికి ఐఎన్టీయూసీ అన్ని రకాల హక్కుల సాధించిన విషయం తెలిసిందే అని, ఐ ఎన్ టి యు సి మాత్రమే కార్మికుల పక్షాన నిలబడుతుందని పోరాడుతుందని అన్నారు. నేడు ఐఎన్టీయూసీ చేపట్టిన సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు సభ్యత్వం నమోదు చేసుకోవడం జరుగుతుందని వారు అన్నారు. ఈనెల 21న ఆదివారం గోదావరిఖనిలో జరిగే ఐఎన్టీయూసీ మహాసభ జరుగుతుంది అని, ఈ మహాసభకు ఐఎన్టియుసి. జాతీయ అధ్యక్షులు జి సంజీవరెడ్డి, జాతీయ కార్యదర్శి బి జనక్ ప్రసాద్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు పాల్గొని ప్రసంగించెదరని, శ్రీరాంపూర్ డివిజన్‌లోని కేంద్ర బ్రాంచ్ ఏరియా పిట్ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.అలాగే సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగా ఆర్కె 7 & ఆర్కె 7ఏ మైన్ లలో ఐ ఎన్ టి యు సి జాతీయ సమితి సభ్యులు సిహెచ్ భీమ్ రావు, కేంద్ర నాయకులు గరిగే స్వామి పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పి 3 ఫీట్ సెక్రటరీ పెట్టం శ్రీనివాస్, ఆర్కె 7 ఫీట్ సెక్రెటరీ శ్రీకాంత్, నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ గుండాలు హత్యాయత్న దాడిని ఖండిస్తున్నాం-ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా నాయకులు.

**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 18,సూర్య మేజర్ న్యూస్:**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్.సీ.యు) విశ్వవిద్యాలయంలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ గుండాలు దాడి చేయడాన్ని ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ దాడికి పాల్పడిన ఏబీవీపీ నాయకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ గురువారం ఉదయం యూనివర్సిటీలో ఏబీవీపీ హెచ్.సి.యు స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ ఎండి.అతీక్ అహ్మద్,యూనిట్ సెక్రటరీ కృప,జార్జ్ పై దాడి చేశారు.మహిళలతో కూడా ఏబీవీపీ గుండాలు దుర్భాషలాడుతూ,అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు భౌతికంగా దాడి చేయడం జరిగింది.దీనికి సరిగ్గా మూడు రోజుల ముందు మా క్రియాశీల సభ్యుడు హర్ష పై కూడా దాడి చేయడం జరిగింది అన్నారు.గతంలో యూనివర్సిటీ ఎన్నికల సమయంలో కూడా ఏబీవీపీ గుండాలు వారే కర్రలతో,రాళ్లతో యూనివర్సిటీ హాస్టల్ కిటికీలు,అద్దాలు ధ్వంసం చేసి వారికివారే కొట్టుకొని గాయాలు చేసుకొని ఎస్ఎఫ్ఐ నాయకులు మాపై దాడి చేశారని యూనివర్సిటీ మొత్తం ప్రచారం చేయడం అనేది సిగ్గుమాలిన చర్య యూనివర్సిటీలో శాంతియుతంగా ఉన్న వాతావరణాన్ని ఏబీవీపీ ఉద్రిక్తంగా మార్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కన్వీనర్ సానియా,జిలా కమిటీ సభ్యులు బండి సత్యనారాయణ, నవ్య,గాయత్రి, యాసిన్,పవనశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల ఎలక్ట్రిసిటీ సిబ్బందికి కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సి.పి.ఆర్) పై అవగాహన సదస్సు.



**మంచిర్యాల టౌన్. ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల పట్టణంలోని హైటెక్ సిటిలోని టీ.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్(ఎలక్ట్రిసిటీ) మంచిర్యాల సర్కిల్ సిబ్బందికి సూపరెండెంట్ ఇంజనీర్ శేష రావు అధ్యక్షతన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా కేంద్రం ఆద్వర్యంలో ప్రథమ చికిత్స, కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సి.పి.ఆర్) పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా శేష రావు మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటి ఆద్వర్యంలో కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సి.పి.ఆర్) గురించి ట్రైనర్ వెంకటేష్ తో అవగాహన కల్పించారు.శేష రావు మాట్లాడుతూ అవగాహన తీసుకున్న విధ్యుత్ శాఖ ఉద్యోగస్తులు గుండె జబ్బులు వయస్సుతో నిమిత్తం లేకుండ చిన్న పిల్లల నుండి పెద్దవారికి వస్తున్నాయి.ఈ ఆపదలో ఉన్నవారికి ప్రథమ చికిత్స అందించి సమీప ఆసుపత్రికి చేర్పించే భాధ్యత తీసుకోవాలని అన్నారు.అలాగే కరంట్ షాక్ కు గురైనప్పుడు, పాము కాటుకు గురైనప్పుడు,రోడ్ ఆక్సిడెంట్ వారికి,కాళ్ళు చేతులు (ఎముకలు) విరిగిన వారికి ప్రథమ చికిత్స అందించి,బ్యాండెడ్ ద్వారా కట్లు వేసే పద్దతిని ప్రథమ చికిత్స వివరించి,అవగాహన కలిపించినందుకు మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి మంచిర్యాల సర్కిల్ సిబ్బంది డి ఈ లు ఖైసర్,రాజన్న,పెద్ది రాజాం ఎస్ ఏ వో శ్రీనివాస్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి,కమిటి సభ్యులు కాసర్ల శ్రీనివాస్,చుంచు శంకర్ వర్మ,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ-ఏ కులాల వారికి న్యాయం చేయాలి-బీసీ ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకెట పోశెట్టి

**భైంసా,ఏప్రిల్ 18,సూర్య మేజర్ న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజులను బీసీ-ఏలో చేర్చడానికి కృషి చేస్తానని మాట ఇచ్చిన సందర్భంగా బీసీ-ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సుంకెట పోశెట్టి భైంసాలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తాము బీసీ-ఏ కులాల సంక్షేమానికి వ్యతిరేకం కామని,అదేవిధంగా బీసీ-ఏ కులాల వారి న్యాయపరమైన ఎస్సీ,ఎస్టీ జాబితాలో చేర్చే విషయంలో కూడా తెలంగాణ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవాలని అన్నారు.అంతేకాకుండా బీసీ-ఏలో ఉన్నవారికి న్యాయము చేసిన తరువాతనే ఇతర కులాలకు బీసీ-ఏలో చేర్చుకోవాలని ఆయన ప్రభుత్వానికి విన్నవించారు.



## బెస్ట్ లీడర్షిప్ అవార్డుకు ఆర్మూర్ల రాజు ఎంపిక

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**
బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవ పురస్కరించుకొని జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ మంచిర్యాల్ ఐపిపి జెసి డాక్టర్ ఆర్మూర్ల రాజుకు తన వృత్తితో సేవా కార్యక్రమాలు చేస్తూ నాయకత్వ లక్షణాలు పెంపొందించే విధంగా శిక్షణ కార్యక్రమాలు ఇస్తూ కమ్యూనిటీ డెవలప్మెంట్, పబ్లిక్ రిలేషన్ అన్ని రంగాలలో యువతను ప్రోత్సహిస్తూ శిక్షణ కార్యక్రమాలు చేస్తున్నటువంటి లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ నుండి అవార్డుకు ఎంపిక చేసినట్లు సంస్థ చైర్మన్ బూస ప్రదీప్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దళిత రత్న డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య తెలిపారు.



## బీజేవైఎం గుడిహత్నూర్ మండల అధ్యక్షుడుగా జాదవ్ రాజేంద్రప్రసాద్



**గుడిహత్నూర్,ఏప్రిల్ 18 మేజర్ సూర్య న్యూస్**
మండల బీజేవైఎం అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన జాదవ్ రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగె బ్రహ్మానంద్ నియమాక పత్రాలను విడుదలచేశారుఈ సందర్భంగా జాదవ్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బీజేవైఎం మండల అధ్యక్ష పదవి ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్ కు బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గొడం నగేష్ కు అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు,

## వన్యప్రాణులకు నీళ్లు అందేలాగా చూడాలని బెల్లంపల్లి డి ఎఫ్ ఓ విజయ్ కుమార్

**వేమనపల్లి ,సూర్య మేజర్ న్యూస్**



వన్యప్రాణులకు నీళ్లు అందేలాగా చూడాలని బెల్లంపల్లి డి ఎఫ్ ఓ విజయ్ కుమార్ గురువారం సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమనపల్లి బీట్ లోని సెక్షన్ నంబర్ 428 కొత్తపల్లి వీటిలోని సెక్షన్ నంబర్ 432 సోలార్ ప్లాంట్ తనిఖీ చేసి వన్యప్రాణులకు నీటి కుంటలలో నీళ్లు కొరత లేకుండా వన్యప్రాణులకు దాహర్తి తీర్చేలాగా చూడాలని సెక్షన్ అధికారులకు సూచించారు అదేవిధంగా అడవిలో నిప్పులు పడకుండా గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అడవిలో నిప్పులు పడితే అటవీశాఖ అధికారులకు వెంటనే తెలియజేయాలని గ్రామాలలో అడవులకు నిప్పులు పడకుండా చూసే విధంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ శ్రీలత ఎం జెడ్ బేగ్ ప్రణయ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఓబి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**శ్రీరాంపూర్, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్పి ఓసిపిలోని ఓబిలో పనిచేస్తున్న కాంట్రాక్టు బ్లాస్టింగ్, వోల్వో డ్రైవర్లు, డంపర్ ఆపరేటర్ల సమస్యలను సి ఆర్ ఆర్ యజమాన్యం పరిష్కరించే విధంగా సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు దాదాపుగా అందరూ ఉపరితల గనికి విలువైన భూములను, ఇండ్ల స్థలాలను ఇచ్చినటువంటి భూ నిర్వాసితులే అని వారికి సింగరేణి యాజమాన్యం కచ్చితంగా పని కల్పించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు . అయితే బ్లాస్టింగ్ సెక్షన్ లో పనిచేస్తున్న మొత్తం 28 మంది బ్లాస్టింగ్ కార్మికులకు గాను 12 మందిని తొలగించాలని సి ఆర్ ఆర్ యజమాన్యం ప్రయత్నిచడం దుర్మార్గమైన పని అని, వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని బ్లాస్టింగ్ కార్మికులందరినీ యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని సిఐటియుగా తెలియజేయడం జరుగుతుందని. బోనస్ సమస్యను పరిష్కరించాలని విధులు బహిష్కరించి వారి డిమాండ్లను తెలియజేసిన యాజమాన్యం స్పందించకపోవడం సరైన పద్ధతి కాదని,సింగరేణి యాజమాన్యం చెల్లిస్తున్న 8.33% ప్రకారంగా కార్మికులందరికీ పూర్తిస్థాయిలో బోనస్ ను చెల్లించి, పనులు కొనసాగించే విధంగా సి ఆర్ ఆర్ యజమాన్యం అలాగే సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని ఎస్ సి కె ఎస్ ( సిఐటియుగా )కోరుకుంటున్నామనీ తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ పార్టీని ఓడించండి

**శ్రీరాంపూర్, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**
రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బిజెపి పార్టీని ఓడించాలని ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గురువారం శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిలుపునిచారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలం లో కార్మికులకు, ప్రజలకు ఉపయోగ పడే ఒక్క పని బీజేపీ చెయ్యలేదని,దేశభక్తి ,స్వదేశీ , జాతీయత ముసుగులో మోడీ ప్రభుత్వం దేశ సంపదనను సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పజెపుతూ మోడీ కార్పొరేట్ సంస్థలకు సీఈఓ గా వ్యవహరిస్తున్నాడు అని ఆరోపించారు ప్రైవేటీకరణ వలన ధరలు నియంత్రణ కోల్పోతున్నవి అని అన్నారు .గత బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం లాంటి హామీలు ఇచ్చి ఒక్కటి కూడా పూర్తి చెయ్య లేదనీ అందుకే తగిన మూల్యం చెల్లించి ఓటమి పాలు అయ్యారు అని పేర్కొన్నారు .పలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం అమలుపర్చి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని హామీలను అమలు చెయ్యకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కి కూడా ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు వెంకన్న , బ్రహ్మానందం, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్,టీజీబీకెఎల్ఎస్ రాష్ట్ర నాయకులు సంతోష్, ఎస్సిసిడబ్లు నాయకురాలు శోభ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ముధోల్ ఎమ్మెల్యే సమక్షంలో బిజెపి పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు

**భైంసా,ఏప్రిల్ 18,సూర్య మేజర్ న్యూస్**
బైంసా పట్టణంలోని గణేష్ నగర్ కు చెందిన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు రావుల దేవేందర్,రావుల శివ, మంతోల్ల శివన్న, పార్దే లక్ష్మణ్ (కాంతం)బోసిరాజు, పోగుల రాజు,ఆకుల రాజు,అందెల్వార్ దశరథ్,రావుల అశోక్,కొజ్జోల ఆనంద్ భైంసా పట్టణ అధ్యక్షులు యానుపోతుల మల్లేశ్వర్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు.అనంతరం వీరిని ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ వీరికి కండువా కప్పి బిజెపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొట్టురివార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే హరీష్ బాబు అసత్యపు ఆరోపణలు మానుకోవాలి

**...ప్రజా సేవ కే అంకితమైన చరిత్ర మాది**

**... పనికి ఆహారం బియ్యం అమ్ముకున్నది ఎవరు?**

**... పెరుగుతున్న కాంగ్రెస్ ఆదరణను ఓర్వలేకనే నిరాధారమైన ఆరోపణలు ... సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి రావి శ్రీనివాస్**

**కాగజ్ నగర్, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**



సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కాంగ్రెస్ పార్టీ నాయకుల పై చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పై పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఎమ్మెల్యే నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ స్పష్టం చేశారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మున్సిపల్ మాజీ చైర్మన్ దస్తగీర్ అహ్మద్ తో పాటు స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసత్యపు ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఎన్నికల వేళ ఏమి చేతకాక బురద చల్లడం ఏమిటని ప్రశ్నించారు. లక్కీలో గెలిచిన ఎమ్మెల్యే హరీష్ బాబు ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు నెరవేర్చే ప్రయత్నం చేయాలని హితవు పలికారు. అసత్యపు ఆరోపణలు చేసిన పాల్వాయి హరీష్ బాబుపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ నాయకుల పై చేసిన ఆరోపణలను నిర్ధారించని ఎడల బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షాన పరువు నష్టం కేసు నమోదు చేస్తామంటూ హెచ్చరించారు.మంత్రి సీతక్క, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తో పాటు తన జీవితం ప్రజా సేవ కే అంకితమైందని, రాజకీయాల్లో ఉంటూ తన ఆస్తులను కరగ పెట్టి తాలుకా ప్రజల పక్షాన నిలబడ్డానని ఆయన గుర్తు చేశారు. బియ్యం రీ సైకిలింగ్ పై అక్రమ రవాణాపై తాను ఉన్నతాధికారుల కు ఫిర్యాదులు చేశానని, ఎమ్మెల్యే ఎందుకు ఫిర్యాదు చేయలేదని ఫిర్యాదు పత్రాలను విలేకరులకు చూపారు. పనికి ఆహారం బియ్యం అమ్ముకున్న ఘనత ఎవరిదో? ప్రజలకు తెలుసని చురకలంటించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో అన్ని పనులు పూర్తి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

లోక్ సభ ఎన్నికలలో భాగంగా 001-ఆదిలాబాద్ (ఎస్.టి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ (ఎస్. టి.) శాసనసభ నియోజకవర్గాలలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారి కాసబోయిన సురేష్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ లతో కలిసి తహసిల్దారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సెక్టార్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల పథకంలో భాగంగా ఎంపికైన ప్రభుత్వ పాఠశాలలలో పోలింగ్ కేంద్రాలు ఉన్నందున కల్పించవలసిన వసతులపై యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి మే 10వ తేదీ లోగా పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు.



ఎన్నికల నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో మే 13వ తేదీన జరగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ కార్యక్రమం సందర్భంగా ప్రజలకు, పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా,ఫ్యాన్లు,మూత్రశాలలు,ర్యాంపులు ఇతరత్రా పూర్తి సౌకర్యాలు ఏర్పాటు చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు విద్యతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**- జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య**

**మంచిర్యాల,ఏప్రిల్18, సూర్య మేజర్ న్యూస్ :**

మహిళలు విద్య నేర్చుకోవడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య అన్నారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని శ్రీపతినగర్లో వయోజన విద్యాశాఖ, లయన్స్ క్లబ్ సఖి-మంచిర్యాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వయోజన విద్య, కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా



వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్తో కలిసి సందర్శించి మహిళలు తయారు చేసిన దుస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, ఈ క్రమంలో మహిళలు విద్యతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షకులు అందిస్తున్న శిక్షణను ఏకాగ్రత్తతో నేర్చుకోవాలని



తెలిపారు. చదువుకు వయస్సు అడ్డంకి కాదని, మహిళలు విద్యతో పాటు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కుట్టుశిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థిక క్రమశిక్షణ మహిళలతో సాధ్యపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.పి.లు బంద శాంకరి, అశోక్దేవు, శిక్షణ కేంద్రం సమన్వయకర్త ఉప్పులేటి గోపిక, నరేష్, శిక్షకులు ఉప్పులేటి శారద తదితరులు పాల్గొన్నారు.

# అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గొడం నగేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి



**నేరడిగొండా,ఏప్రిల్18 , సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గొడం నగేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని,అందుకు ప్రతీ గ్రామంలో ముమ్మరంగా ప్రచారం చేయాలని బోథ్ అసెంబ్లీ కన్వీనర్ సూర్యకాంత్ గిత్తే అన్నారు. గురువారం మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్ అధ్యక్షతన బీజేపీ మండల పార్టీ కార్యాలయంలో శక్తి కేంద్ర ఇంచార్జులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మరోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ,అందుకోసం ప్రతీ ఒక్క ఓటరును కలిసి ఓటును అభ్యర్థించాలన్నారు. ప్రతీ పోలింగ్ బూత్ ను పటిష్టపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్ సింగ్, ప్రధానకార్యదర్శులు బంటు ప్రవీణ్, ధర్మపురి రాఘవులు,ఆకుల రాజశేఖర్ శక్తి కేంద్రాల ఇంచార్జీలు చొక్కపల్లి రాములు, గట్టు నారాయణ, సాబ్లే కేవల్ సింగ్, ఇందూర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ ఎమ్మెల్యే సమక్షంలో బిజెపి పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు

**భైంసా,ఏప్రిల్ 18,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గణేష్ నగర్ కు చెందిన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు రావుల దేవేందర్,రావుల శివ, మంతోల్ల శివన్న, పార్దే లక్ష్మణ్ (కాంతం)బోసిరాజు, పోగుల రాజు,ఆకుల రాజు,అందెల్వార్ దశరథ్,రావుల అశోక్,కొజ్జోల ఆనంద్ భైంసా పట్టణ అధ్యక్షులు యానుపోతుల మల్లేశ్వర్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు.అనంతరం వీరిని ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్



రామారావు పటేల్ వీరికి కండువా కప్పి బిజెపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొట్టురివార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రం రవీందర్ కుటుంబం ను పరామర్శించిన ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు

**నేరడిగొండ ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్**

నేరడిగొండ మండలంలోని చించోలి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్రం భాస్కర్ సోదరుడు ఆత్రం రవీందర్ ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా రవీందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు వారి వెంట టీ-పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ తదితరులు ఉన్నారు.



ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు

# పోలీసు శాఖ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి

**- జిల్లాకు మరో రెండు కంపెనీల కేంద్ర బలగాలు**

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైనందున నేటి నుండి నామినేషన్లు వేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. నామినేషన్ల ప్రక్రియ మొదలైన సందర్భంగా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బైంసా ఎఎస్పీ కాంతిలాల్ పాటిల్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ లతో కలిసి ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికకు నేటి నుండి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయంలోని (కలెక్టర్) ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సెలవు దినాలు మినహాయించి, మిగతా పని దినాలలో ఈ నెల 18 నుండి 25 వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలు, అవలంభించాల్సిన విధానాల గురించి కలెక్టర్ వివరించారు. నిర్మల్ జిల్లాలో పురుషులు 354925 మంది, మహిళలు 381667 మంది, ఇతరులు 50 మొత్తం 736642 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. నూతన ఓటరు నమోదు కోసం దాఖలైన దరఖాస్తులను ఈ నెల 25 వరకు పరిశీలించి జాబితాలో అర్హులైన వారి పేర్లను చేర్చడం జరుగుతుందని అన్నారు. పార్లమెంటు సెగ్మెంట్ లోని నిర్మల్, ముధోల్, ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల 667 ప్రాంతాలలో మొత్తం 925 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. 85 ఏళ్ళు పైబడిన వృద్ధులు, దివ్యంగ ఓటర్లు ఇంటి నుండి ఓటు వేసే వెసులుబాటు ఉందని అన్నారు. జిల్లాలో ఫ్లయింగ్ (ఎఫ్ .ఎస్ టీ)స్క్వాడ్ టీంలు, వీడియో వివింగ్ టీం లు (వీ.వీ.టీ), స్టాటిస్టిక్స్ సర్వే లైన్స్ టీంలు (ఎస్.ఎస్.టీ) 27 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీ.ఎస్.టీ టీమ్ లు అన్ని రాజకీయ పార్టీల ప్రచారం సభలపై నిఘా ఉంచుతాయని అన్నారు. రెండు కిలోమీటర్ల పరిధిలోనే ఓటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, అన్ని పోలింగ్ కేంద్రాలలో వంద శాతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ కేంద్రాల బయట సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మే 8 వ తేదీ లోపు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తామని అన్నారు. స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్లకు ఓటింగ్ పై అవగాహన కల్పించడానికి ఓటింగ్ శాతం పెంచడానికి ఎంపిక చేసిన ప్రదేశాలలో మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. మద్యం, డబ్బు పంపిణి వంటి ఫిర్యాదులకు సి –విజిల్ ద్వారా ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చని, 100 నిమిషాలలోపు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారానికి సంబంధించి ప్రకటనలకు ఎంసీఎంసీ ద్వారా అనుపతులు పొందాలని అన్నారు. సువిధ పోర్టల్ లో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు సభలు సమావేశాలకు సంబంధించి ఇతరత్రా అనుమతుల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం ఏ.ఎస్.పి క్రాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఇప్పటికే సిఆర్పిఎఫ్ బలగాలు రూట్ మార్చ్ లు ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మరో రెండు కంపెనీల కేంద్ర బలగాలు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 1,90,09,610 రూపాయల నగదును సీజ్ చేశామని దీనికి సంబంధించి 72 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే 298 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని 127 కేసులు నమోదు చేశామని అన్నారు. 289 మంది సమస్యాత్మక వ్యక్తుల్ని బైండోవర్ చేసినట్లు వివరించారు. ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో డి పి ఆర్ ఓ విష్ణువర్ధన్, డీఈవో రవీందర్ రెడ్డి, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, ఈడీఎం నదీమ్, ఎన్నికల సూపరిండెంట్ శ్రీనివాస్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా జగదాంబా దేవి ఆలయ వార్షికోత్సవం

**- అధిక సంఖ్యలో హాజరైన భక్తులు**



**పెంబి, ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండలంలోని తాటిగూడ గ్రామంలో శ్రీ జగదాంబ దేవి ప్రకాష్ మహారాజ్ ఆలయ వార్షికోత్సవము గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీ రామ నవమి సందర్భంగా ప్రతి ఏడాది రెండు రోజులు ప్రత్యక పూజలు చేసి తరువాత రోజు జాతర నిర్వహించడం ఇక్కడి సంప్రదాయంగా వస్తోంది. గత రెండు రోజుల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రకాష్ మహారాజ్ గురువారం దశమి రోజు పల్లకి సేవ నిర్వహించి హెూమము నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బళిదానం నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్బంగా దుకాణ సముదాయలు వెలువగా దూర ప్రాంతాల నుండి వచ్చి భక్తులు వారి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చే భక్తుల కొరకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## దేవరకోట బ్రహ్మోత్సవాలకు డీసీసీ అధ్యక్షుడికి ఆహ్వాన పత్రిక

**నిర్మల్ ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకు దేవరకోట ఆలయ వార్షిక బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ 67వ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ ఉత్సవాలకు హాజరుకావాలని తెలిపారు. ఇందులో ఆలయ చైర్మన్ శ్రీధర్, కమిటీ సభ్యులు ఉన్నారు.



# నీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు

**కడెం,ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి సూచించారు. గురువారం ఉదయం 11 గంటలకు నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లింగాపూర్ గ్రామ శివారులో నిర్వహిస్తున్న చిన్న నీటి కుంటల తవ్వకాల పనులను, గ్రామంలోని మంచినీళ్ల బావి పూడికతీత పనులను డిఆర్డిఓ పిడి విజయలక్ష్మి సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో నిర్వహిస్తున్న పనులను ప్రజలు సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని కోరారు. మండలంలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జయదేవ్ ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ

## పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**





**నిర్మల్ ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. దివ్యంగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, వీల్ చైర్ ఏర్పాటు చేయాలనీ సూచించారు. పోలింగ్ సిబ్బంది రవాణాకు రూట్ల వారీగా బస్సులను ఏర్పాటుచేయాలని ట్రాన్స్ పోర్ట్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణలు పూర్తి చేయాలనీ, శిక్షణలకు హాజరుకాని సిబ్బందికి నోటీసులు జారీచేయాలని, ఎన్నికల వ్యయాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వంద శాతం ఓటింగ్ నమోదు దిశగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో విస్తృత స్వీప్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫ్లెక్సీలు, సెల్ఫీ పాయింట్, కళాజాత 2కె రన్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో రాజకీయ పార్టీల ప్రకటనలకు ఎంసీ ఎంసీ ద్వారా అనుమతులు జారీ చేయాలనీ సూచించారు. వందశాతం వెబ్ కాస్టింగ్ కి చర్యలు తీసుకోవాలని అన్నారు. 1950 కాల్ సెంటర్, సి విజిల్ ను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో బైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, నోడల్ అధికారులు భుజంగరావు, గోవింద్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, విజయలక్ష్మి, సందీప్, విష్ణువర్ధన్, ఈడీఎం నదీమ్, ఎన్నికల సూపరిండెంట్ శ్రీనివాస్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న వెదురును పట్టుకున్న అటవీ అధికారులు

**కడెం,ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్ :**

అక్రమంగా అటవీ ప్రాంతం నుండి వెదురు కానీ కలప కానీ తరలిస్తే కఠిన చర్యలు తప్పవని కడెం ఎఫ్ఆర్ఓ అనిత హెచ్చరించారు. గురువారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో కడెం మండలంలోని కల్లెడ గ్రామం నుండి అంబర్ పేట్ మీదుగా జగిత్యాల వైపు మహేంద్ర ట్రాలీ వాహనంలో వెదురు బొంగులను అక్రమంగా తరలిస్తున్నరాన్న పక్క సమాచారం మేరకు అటవీ అధికారులు గత రెండు రోజులుగా గస్తీ కాసి ఈరోజు తెల్లవారుజామున డిఆర్ఓ సిద్ధార్థ ఆధ్వర్యంలో అటవీ అధికారులు పట్టుకున్నారు. పట్టుకున్న వెదురును సీజ్ చేసి కడెం అటవీ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ అనిత మాట్లాడుతూ అక్రమంగ అటవీ ప్రాంతం నుండి ఎటువంటి కర్రలను తరలించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సిద్ధార్థ, బీట్ అధికారి అలిమ్ అటవీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## లక్షే లక్ష్యం పోస్టర్ విడుదల

**-తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ**

**నిర్మల్ ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్**




తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఐ.పి.ఎస్.లక్షే లక్ష్యం కార్యక్రమాన్ని మొదలు పెట్టారు.రాష్ట్రములోని ప్రతి డిపో ఛాలెంజ్ గా తీసుకొని రోజుకు ఓకే ఒక లక్ష రూపాయలు అదనంగా ఆదాయం సమకూర్చాలని ఈ ఛాలెంజ్ ను మొదలు పెట్టారు.ఉగాది 2024 నుండి ఉగాది 2025 వరకు సంవత్సరం పాటు రోజుకు ఒక లక్ష రూపాయలు అదనంగా తీసుకువచ్చి సంస్థను ముందుకు తీసుకెళ్లాలని ఎం.డి. సూచించారు.అదే లక్ష్యంగా నిర్మల్ డిపో లో లక్షే లక్ష్యం పోస్టర్ ను విడుదల చేసి జెండా ఎగుర వేశారు.ప్రతి ఒక్క నిర్మల్ డిపో ఉద్యోగి మా లక్ష్యం లక్ష రూపాయలు అదనంగా తీసుకు వస్తామని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమములో డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి,అసిస్టెంట్ మేనేజర్ ఐ.రాజశేఖర్ అసిస్టెంట్ ఇంజనీర్ ( ఎమ్ )నవీన్ కుమార్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయవాదికి ఘనంగా సన్మానం

**కుబీర్,ఏప్రిల్ 18,సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్ హైకోర్టు నందు అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ కు



ఇటీవల ఎన్నికలు జరగగా హైకోర్టు లో పనిచేస్తున్న దేవాళ్ల రాఘవులు డిఐబిటిఎస్ రికవరి ట్రిబునల్ (రుణ వసూలు ట్రిబునల్)ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయనను సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుభీర్ మండల చైర్మెన్ సాప పండరి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

### రక్తదానం ఒక జీవితాన్ని కాపాడుతుంది-ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్

**భైంసా,ఏప్రిల్ 18,సూర్య మేజర్ న్యూస్**

హత్గావ్ గ్రామానికి చెందిన శోభ అనే పేషంట్ కు డెంగ్యూ జ్వరం రావడంతో భైంసా పట్టణంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.ఆమె చికిత్స నిమిత్తం డాక్టర్లు తెల్ల రక్త కణాలు అవసరం అనే విషయాన్ని సదరు పేషెంట్ కుటుంబీకులకు తెలియపరచగా ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ స్పందించి వెంటనే జీవన్దార రక్త నిధి కేంద్రానికి వచ్చి తెల్ల రక్త కణాలను దానం చేశారు.ఇప్పటి వరకు 15 సార్లు రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఒకరి ప్రాణాలను కాపాడడం జరుగుతుందని ఆయన అన్నారు.




### ఓపెన్ ఇంటర్, 10వ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్18,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 25 నుండి మే 2వ తేదీ వరకు జరుగనున్న ఓపెన్ ఇంటర్, 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శైలజ, మున్సిపల్ కమీషనర్ మారుతిప్రసాద్ కలిసి పరీక్షల నిర్వహణపై



సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల కొరకు 5, 10వ తరగతి కొరకు 3 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం 9 గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు, మధ్యాహ్నం 2.30 గం?ల నుండి 5.30 గం?ల వరకు కార్యచరణ ప్రకారం పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇంటర్మీడియట్ పరీక్షల కొరకు 1 వేయి 317 మంది, 10వ తరగతి పరీక్షల కొరకు 659 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణ కొరకు అధికారులు, అవసరమైన సిబ్బందిని నియమించడం జరిగిందని, ప్రశ్నాపత్రాలు, జవాబుపత్రాల తరలింపుకు బందోబస్తు ఏర్పాట్లతో పాటు పరీక్షలలో ఎలాంటి మాస్ కాపీయింగ్కు తావు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నిబంధనల మేరకు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉ oచడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్.టి.సి. ద్వారా సమయానుకూలంగా బస్సులు నడిపించడం జరుగుతుందని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా సౌకర్యాలు కల్పించడంతో పాటు అత్యవసర సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని, వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు, మందులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రంలోనికి మొబైల్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించడం జరుగదని తెలిపారు. విధి నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, జిల్లా ఖజానా, రెవెన్యూ, వైద్య-ఆరోగ్య, తపాలా, ఆర్.టి.సి., విద్యుత్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

**నిర్మల్ ఏప్రిల్ 18, సూర్య మేజర్ న్యూస్**

జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు, సమాజ శ్రేయస్సు కోసం జర్నలిస్టులు చేసే సేవలను ప్రభుత్వాలు గుర్తించే వరకు పోరాటం ఆగేది లేదని జర్నలిస్టు నాయకుడు సీనియర్ జర్నలిస్టు జవాన్ సుదర్శన్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జర్నలిస్టుల తరఫున స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం తమ గళాన్ని వినిపించేందుకు మరోసారి పోటీకి సిద్ధమన్నారు.

